తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

రాజోలు నియోజకవర్గంలో తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు ఎంఎల్‌ఎ దేవ వరప్రసాద్ అన్నారు. గురువారం సఖినేటిపల్లి మండలం సఖినేటిపల్లి లంక గ్రామంలో వాటర్ ఓవర్ హెడ్‌ట్యాంక్‌ను ఆయన ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ రేఫురి రాజేశ్వరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎంఎల్‌ఎ హాజరై మాట్లాడుతూ ఎన్‌జిటిలో కేసు వేయడం ద్వారా సమకూర్చిన నిధులు రూ.32 లక్షలతో ఈ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టామన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యురాలు దొండపాటి అన్నపూర్ణ, ఎంపిపి వీర మల్లిబాబు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ

పర్మిట్ రూమ్‌లకు పచ్చ జెండా

- ఇక మరింత ఏరులై పారనున్న మద్యం
- ఇప్పటికే జోరుగా 'బెల్ట్' విక్రయాలు
- జాతీయ ఎక్సైజ్ విధానానికి విరుద్ధంగా నిర్ణయం
- వచ్చే నెల నుంచే కొత్త బార్లకు, అనుమతి గడులు



ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

మద్యాన్ని ఏరులై పారించేందుకు కూటమి ప్రభుత్వం మరింత ముందుకు సాగుతోంది. ఇప్పటికే ఊరు వాడ విచ్చలవిడిగా బెల్ట్ షాపులు వెలిశాయి. దీంతో పగలు, రాత్రి అనే తేడా లేకుండా, అక్కడ, ఇక్కడ అని కాకుండా ఎల్లవేళలా అందుబాటులో మద్యం దొరుకుతుంది. దీంతో అనేకమంది యువత పెడదోవ పడుతున్నారు. తాజాగా మద్యం షాపుల చెంతనే పర్మిట్ రూములకు ప్రభుత్వం అనుమతిని ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. వచ్చే నెల ఒకటి నుంచే ఈ విధానాన్ని అమల్లోకి తీసుకురానుంది. ఆ రోజు నుంచే కొత్త బార్లకు అనుమతితో పాటు, మద్యం షాపులకు అనుబంధంగా పర్మిట్ రూములను ఏర్పాటు చేసుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించనుంది. పర్మిట్ రూములకు కూటమి సర్కారు 'పచ్చ' జెండా ఊపడంతో మద్యం షాపుల యజమానులు ఇక తమ జేబులను నింపుకునేందుకు ఆస్కారం ఏర్పడుతుంది. అయితే జాతీయ ఎక్సైజ్ విధానానికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవడంపై చంద్రబాబు ప్రభుత్వంపై పలు విమర్శలు పెద్దఎత్తున వినిపిస్తున్నాయి.

కాకినాడ జిల్లాలో 155 ప్రైవేటు మద్యం దుకాణాలు, 20 బార్లు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 169 షాపులు, 10 బార్లు, తూర్పు గోదావరి జిల్లాలో 154 దుకాణాలు, 19 బార్లు ఉన్నాయి. అలాగే మండలానికి ఒకటి చొప్పున బిసి కులాలకు ప్రత్యేకంగా కేటాయించిన షాపులు అందుబాటులోకి వచ్చాయి. ఇలా పలుచోట్ల గతం కంటే లైసెన్స్ మద్యం షాపులు విచ్చలవిడిగా నడుస్తున్నాయి. గత వైసిపి సర్కారు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మద్యం షాపులను నడిపింది. అయితే నాసిరకం బ్రాండ్లను విక్రయాలు జరిపి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడిందనే తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. ఆ పార్టీకి చెందిన కొందరు నేతలు నాసిరకం బ్రాండ్లను ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా విక్రయించుకుని వందల కోట్లు ప్రజల సొమ్మును లూటీ చేశారని ఆరోపణలను ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికలకు ముందు చంద్రబాబు నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తామంటూ ప్రజలకు హామీ ఇచ్చారు. మద్యపాన నిషేధాన్ని పక్కనపెట్టి ప్రైవేటు వ్యక్తులు విక్రయాలు జరుపుకునేలా అవకాశం కల్పించారు. ఈ నేపథ్యంలో లైసెన్సులు పొందిన వారిలో 80 శాతానికి పైగా కూటమి పార్టీలకు చెందిన నేతలే ఉండడం గమనార్హం.

ఆదాయమే పరమావధిగా...

ప్రభుత్వం మద్యం అమ్మకాల ద్వారా భారీగా ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తుంది. దీనిలో భాగంగానే లైసెన్సులు పొందేందుకు లాటరీ పద్ధతిని నిర్వహించింది. లాటరీలో పాల్గొనేవారు ఒక్కొక్కరు రూ.2 లక్షలు చెల్లించాలని నిబంధన విధించింది. ఈ ప్రక్రియలో తొలి దశలోనే ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరింది. మరోవైపు ఒక్కో లైసెన్స్ దుకాణానికి ఏడాదికి రూ. 65 లక్షలు కిస్తీ సొమ్ములను వసూలు చేస్తోంది. ఏడాది మొత్తంలో ఈ సొమ్ము చెల్లించాల్సి ఉండగా ఏడు నెలల వ్యవధిలోనే ప్రభుత్వం లైసెన్స్ మద్యం యజమానుల నుంచి కిస్తీ సొమ్మును రాబట్టుకుంది. ప్రస్తుతం పర్మిట్ రూములకు ఒక్కొక్క షాపు నుంచి రూ.5 లక్షలు వసూలు చేయనుంది. షాపు పక్కనే మద్యం తాగేందుకు గదిని ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పిస్తారు. అక్కడ కుర్చీలు, బల్లలు వేసుకుని తాగేందుకు అవకాశమిస్తారు. షాపు లైసెన్సీకి వాటర్ ప్యాకెట్లు, గ్లాసులు, స్నాక్స్ లాంటివి విక్రయించుకోవడం ద్వారా అదనపు ఆదాయం సమకూరుతుంది. పర్మిట్ రూమ్‌ల వల్ల మద్యం విక్రయాలు మరింత పెరుగుతాయి. దీంతో ప్రభుత్వానికి మరింత ఆదాయం సమకూరడంతో బాటు వ్యాపారుల జేబులు నింపుకోవచ్చు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందల కొలది బెల్ట్ షాపుల్లో విక్రయాలు యదేచ్ఛగా సాగుతున్నాయి.

చిన్న చిన్న గ్రామాల్లో సైతం 5 నుంచి 8 వరకూ బెల్ట్ దుకాణాలు నడుస్తున్నాయి. పట్టణ ప్రాంతాల్లో అయితే ప్రతీ 10 బడ్డీ దుకాణాల్లో 6 షాపుల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. క్వార్టర్ బాటిల్‌పై రూ.20 నుంచి రూ.30 అదనంగా వసూలు చేస్తున్నారు. మరోవైపు లైసెన్సు దుకాణదారులు సైతం సిండికేట్లుగా ఏర్పడి అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుపుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో బాటిల్ పై రూ.20 అదనంగా వసూలు చేస్తున్నారన్న విమర్శలున్నాయి. అలాగే పర్మిట్ రూములకు అనుమతులు లేకపోయినప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారుల అండదండలతో ఇప్పటికే లైసెన్స్ దుకాణదారులు పర్మిట్ రూములు మాదిరిగానే మద్యం దుకాణాల వద్ద విచ్చలవిడిగా మందుబాబులు కూర్చుని తాగి ఊగేందుకు అవకాశం కల్పిస్తున్నారు. మామూళ్లను సమర్పించుకుంటున్న వ్యాపారులు తమ పని కానిచ్చేస్తున్నారనే విమర్శలు ఇప్పటికే ఉన్నాయి. మరోవైపు సమయపాలన కూడా పాటించడం లేదనే ఫిర్యాదులు తరచూ అధికారులకు వెళుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులు మద్యం విచ్చలవిడి అమ్మకాలను నియంత్రించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

విద్యార్థిని ఆత్మహత్య బాధాకరం

బాధ్యులపై చర్యలకు సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం విద్యానిధి కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్య అత్యంత బాధాకరం అని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యార్థులతో ఉపాధ్యాయులు స్నేహ పూర్వకంగా మెలగాలని వెంకటేశ్వరరావు సూచించారు. ఇటీవల రాష్ట్రంలో కార్పొరేట్ కళాశాలల్లో విద్యార్థుల మరణాలు చాలా ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. విద్యాసంస్థల యాజమాన్యాలు మార్కుల కోసం, ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి చేయకూడదన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల శ్రేయస్సును నిలువునా వదిలేస్తున్నటువంటి కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల ఆరోగ్య మానసిక పరిస్థితులు ఎక్కడ పట్టించుకున్న పాపాన పోవడం లేదన్నారు. నిబంధనలను తుంగలో తొక్కి ఒకే క్లాసులో 100 మంది పైగా బాలికలను ఫ్యాక్టరీల్లో చదువులు చెప్పించి మార్కులు రావాలని ఒత్తిడి చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. విద్యార్థిని మరణానికి కారణమైనటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబానికి కళాశాల యాజమాన్యం నుంచి ఎక్స్‌గ్రేషియా ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

ముగిసిన తల్లి పాల వారోత్సవాలు

ప్రజాశక్తి - అమలాపురం

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం నుండి నల్ల వంతెన వరకు నిర్వహించిన తల్లిపాల వారోత్సవ ర్యాలీని డిఆర్‌ఒ కె.మాధవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఎంహెచ్‌ఒ సిహెచ్‌వి.భరత్ లక్ష్మి, ఐసిడిఎస్ పిడి శాంతి కుమారి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు. **అమలాపురం రూరల్:** తల్లి పాలలో ఎన్నో పోషక విలువలు ఉంటాయని అందువల్ల పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇస్తే సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తారని ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ బి. శాంతకుమారి పేర్కొన్నారు. గురువారం బండారులంకలో గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. సిడిపిఒ రమాదేవి, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో ర్యాలీలో పాల్గొన్న అధికారులు

వెంకటాయపాలెంలో బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలం వెంకటాయపాలెంలో గ్రామంలో సర్పంచ్ ఎలమంచిలి సతీష్ కుమారి ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రామచంద్రపురం వైసిపి ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి 14 నెలలు అవుతున్న ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను సిఎం చంద్రబాబు మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు పోలినాటి వరప్రసాద్, ఎంపిపి అంబటి భవాని, మాజీ ఎపిఐడిసి డైరెక్టర్ శ్యామ్, బోణం శ్రీను దడాల రవికుమార్, గ్రామ పెద్దలు అనుసూరి వెంకటరమణ, గంధం పుల్లయ్య కాపు మాజీ మార్కెట్ డైరెక్టర్ సుందరపల్లి వెంకటేశ్వరరావు, వైసిపి సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి శ్రేణులు

బివిలంకలో ఏర్పాటుచేసిన వైద్యశిబిరం

200 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని బడుగువానిలంకలో ఏర్పాటుచేసిన వైద్యశిబిరంలో 200 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉమెన్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గురువారం టిడిపి మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు ప్రారంభించారు. ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్, ఆలమూరు కోర్టు ఎజిపి బి.విద్యా ప్రసన్న సౌజన్యంతో రాజమహేంద్రవరం శ్రీకర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, గౌతమి నేత్రాలయం, డాక్టర్ మోహన్ డయాబెటిస్, రమ దంత వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత పేదలకు వైద్య సదుపాయం అందిస్తున్న ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్ విద్యా ప్రసన్నను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూలం వెంకట లక్ష్మి సత్తిబాబు, నాయకులు పాలూరి గోవిందరాజు, దూలం రాంబాబు, ఈదల రాంబాబు, మానేపల్లి శ్రీనివాస్, కేతా రాంబాబు, నెల్లి చిన్న, దిద్దిరాము, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని ఆదివారపు పేట గ్రామంలో 11వ జాతీయ చేనేత దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మొదట చేనేత కార్మికుల కష్టాలు విన్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పందిస్తూ ఆదివారపు పేట, అద్దంపల్లి గ్రామాలకు చెందిన చేనేత కార్మికులను దత్తత తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తో కలిసి మగ్గాల యూనిట్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ చేనేత రంగానికి రాష్ట్ర ముఖ్య మంత్రి మగ్గానికి 200, మర మగ్గానికి 500 యూనిట్లు విద్యుత్ రాయితీని ప్రకటించడంతో జిల్లా లో రూ.60 లక్షలు దీని ద్వారా లబ్ధి చేపడుతుందన్నారు. ఆప్కో ద్వారా విక్రయాలు మరలా పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టడంతో పాటు, నూలుపై సబ్సిడీ ఇస్తూ చేనేత వస్త్రాల విక్రయాలపై ఐదు శాతం జిఎస్‌టి మినహాయింపు కల్పించారన్నారు. వీటికి అదనంగా సిఎం చొరవతో నేతన్న నేస్తం కింద మరో రూ. 25 వేలు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ముద్రా రుణాల కింద 90 మంది నేతన్నలకు మంజూరైన రూ.45 లక్షల రుణాల మంజూరు చెక్కును పంపిణీ చేశారు. తొలుత గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి అందరికీ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఒక జిల్లా ఒకే ఉత్పత్తి పథకానికి సంబంధించి కేంద్రం నుండి 26 అవార్డులకు గాను ఎపికి 9 అవార్డులు దక్కాయని వాటిలో 4 అవార్డులు చేనేత రంగం సంబంధించిన రావడం గర్వకారణ మన్నారు. కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయం తరవాత అత్యధిక మంది చేనేత రంగంపై అధారపడి జీవిస్తున్నారన్నారు. కార్యక్రమంలో చేనేత జౌళి ప్రాంతీయ సంచాలకులు ధనుంజయరావు, ఆర్‌డిఒ దేవరకొండ అఖిల, అసిస్టెంట్ డైరెక్టర్ జౌళిశాఖ పెద్దిరాజు,తాసిల్దారు బి. మత్యుంజయరావు, ఎంపిడిఒ పద్మజ్యోతి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ సొసైటీ సెక్రటరీలు, ఎడిఒలు గుర్రాజు వెంకటేశ్వరరావు, డిఒలు గంగరాజు, శ్రీనివాసరావు, చేనేత కార్మికులు పాల్గొన్నారు. హసన్ బాద గ్రామానికి చెందిన చేనేత శ్రామికులు బట్టా వీర వెంకట పద్మావతి, యర్రా ఇందిరాలక్ష్మీలను గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చేనేత శ్రామికులకు చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు నేచే జాంధారి, పూసంపల్లి చీరలను సర్పంచ్ పరిశీలించారు.



కార్మికులకు చెక్కు అందిస్తున్న మంత్రి సుభాష్, కలెక్టరు మహేష్‌కుమార్

నాయకులు బట్టా శ్రీను,త్రిమూర్తులు, యర్రా కోటేశ్వరరావు, బట్టా సూర్యనారాయణ చేనేత శ్రామికులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్:** చేనేత దినోత్సవాన్ని శ్రీశైలం మాజీ ట్రస్టీ చింతా శంకర మూర్తి, పిచ్చిక శ్యామ్ ల ఆధ్వర్యంలో బండారులంకలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న జెసి నిశాంతి, ఆర్‌డిఒ మాధవి, తహశీల్దార్ అశోక్ ప్రసాద్ లు 27 మంది మహిళా చేనేత కార్మికులులను సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెనుమాల సునీత, బల్ల వెంకటేశ్వర రావు, మాదా మాధవి, ఆశపు రామలింగేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

బండారులంకలో మహిళా చేనేత కార్మికులకు సత్కారం

విలసవిల్లిలో ఘనంగా ..

ఉప్పలగుప్తం: విలసవిల్లిలో గురువారం జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను సర్పంచ్ సలాది ఊర్మిళదేవి కట్ చేశారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. సర్పంచ్ ఊర్మిళదేవి, నేతన్నలు కలిసి గ్రామంలో జాతీయ చేనేత దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, వైసిపి చేనేత విభాగం అధ్యక్షుడు బళ్ల నాగ సతీష్, జిల్లా చేనేత సభ్యులు కారుపర్తి గిరి, చేనేత సొసైటీ మాజీ అధ్యక్షుడు పుత్సల ఏసు, నాయకులు ఉప్పు శంకర్, గంపల చిన్ని, కోలా ఏసు, గుమ్మడి నీలకంఠం, కొండా భద్ర రావు, బేసే రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

విలసవిల్లిలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న సర్పంచ్ ఊర్మిళదేవి

అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సునీల్ కుమార్ నియామకం

ప్రజాశక్తి - ఆలమూరు



సునీల్ కుమార్

మండలంలోని బడుగువానిలంక గ్రామానికి చెందిన లాయర్ కప్పల సునీల్ కుమార్‌ను రామ చంద్రపురం 13వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టుకి అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమిస్తూ గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయి. న్యాయవాద వృత్తిలో సుమారు 20 ఏళ్ల పైబడి అనుభవం కలిగి ఉన్న ఆయన ఆలమూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పని చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పోలీస్ శాఖ తరపున మూడు ఏళ్ల పైబడి శిక్షలు పడే కేసులు నుంచి మరణశిక్ష, యావజ్జీవ కారాగార శిక్షలు పడే కేసులలో ఫిర్యాదు తరపున న్యాయమూర్తికి తమ వాదనలు వినిపిస్తామన్నారు.. మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ గంటి హరీష్, కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, మండపేట ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, అనపర్తి ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జనసేన కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. సునీల్ కు పలువురు అభినందనలు తెలియజేశారు.

పాలకమండలి నియామకానికి నోటిఫికేషన్

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ నియామకానికి దేవాదయ ధర్మాదాయ శాఖ నోటిఫికేషన్ గురువారం విడుదల చేసింది. గతంలో ఈఒ హోదా కలిగిన ఈ ఆలయం దినదిన అభివృద్ధి చెందడంతో పాటు ఏడాది ఆదాయం రూ.30 కోట్లు పైనే ఆదాయం వస్తోంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆలయానికి డిప్యూటీ కమిషనర్ హోదా కలిగిన అధికారిని నియమించడంతో 17 మంది సభ్యులతో కూడిన పాలకమండలి ఏర్పాటుకు గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. 17 మందిలో ఏడుగురు మహిళలకు పాలకమండ సభ్యులుగా పదవులు దక్కనున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు కావస్తున్న నేటికీ పాలకమండలి నోటిఫికేషన్ విడుదల చేసింది.

వెలంపాలెంలో పొలంబడి

ప్రజాశక్తి - రామచంద్రపురం

వెలంపాలెం గ్రామం లో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి టి.మణిదీప్ మాట్లాడు తూ ఒక్కొక రైతు కనీసం తమ కుటుంబానికి 20 సెంట్లు భూమిలో ప్రకృతి వ్యవసాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎరువుల వాడకం విషయంలో రైతులు మోతాదును మించి వాడరదన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ ఎంపీ నిధుల నుంచి మంజూరైన రూ.15 లక్షలతో డ్రెయినేజీ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రెయినేజీల సమస్యలను ఎంపీ బోస్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయడంపై గ్రామస్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పితాని సత్యానారాయణ, నీల కాళీ భగవాన్, చెల్లుబోయిన కృష్ణ, అనుసూరి సత్తిబాబు, శ్రీను , గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

ప్రజాశక్తి - కాత్రేనికోన

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని సమగ్ర శిక్షా ఎపిసి జి.మమ్మీ పేర్కొన్నారు. మండల పరిధిలోని చెయ్యేరు శ్రీనివాసా ఇంజినీరింగ్ కళాశాలలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన మూడవ విడత స్కూల్ లీడర్‌షిప్ గురువారం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎపిసి మమ్మీ మాట్లాడుతూ విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్‌కు ప్రతి ప్రధానోపాధ్యాయుడుతో సహ ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థు నమోదుకు సమాజ భాగస్వామ్యం అవసరమన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించే విధంగా తరగతి గది లక్ష్యాలను సాధించాలన్నారు. నాయకత్వ లక్షణాలను ఆకళింపు చేసుకున్న ప్రధానోపాధ్యాయులు పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని ఆమె వివరించారు. సమగ్ర శిక్షా ఎఎంఒ, లీడర్‌షిప్ ట్రయినింగ్ కోర్సు కోఆర్డినేటర్ పి.రాంబాబు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మూడవ విడతలో 108 మంది ప్రధానోపాధ్యాయులకు శిక్షణనిచ్చినట్లు తెలిపారు. సమావేశంలో సమగ్ర శిక్షా సెక్టోరల్ అధికారులు బివివి.సుబ్రహ్మణ్యం, ఎంఇఒలు వైవివి.సత్యనారాయణ, పి.శ్రీనివాసు తదితరులు మాట్లాడారు. శిక్షణను సమర్ధవంతంగా అందజేసిన మాస్టర్ ఫెసిలిటేటర్స్ పి.శ్రీనివాసు, చిట్టినీడి నిరంజని, ఎస్.సత్యకృష్ణ, ఎస్.ముత్యాలరావు, ఎ.రామచంద్రరావు, కె.శ్రీరామకృష్ణలను ప్రధానోపాధ్యా యులతో పాటుగా సమగ్ర శిక్షా ఎపిసి జి.మమ్మీ, ఎఎంఒ పి.రాంబాబు, సిఎంఒ బివివి.సుబ్రహ్మణ్యం తదితరులను ఘనంగా సత్కరించారు. సమావేశంలో సమగ్ర శిక్షా పార్ట్‌టైమ్ ఇనస్ట్రక్టర్లు కెవై.మౌనిక, సిహెచ్.మంగాదేవి, వి.తేజ, సిరిరాయల్, ఎన్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో హెచ్‌ఎంలు, అధికారులకు సన్మానం

మధ్యాహ్న భోజన పథకం పరిశీలన

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

స్థానిక జడ్‌పి ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంఇఒ కె.తాతారావు గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వంటశాలను పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వంగ శ్రీనివాస్ ఉపాధ్యాయ సిబ్బంది, భోజన పథకం నిర్వాహకులు, పాల్గొన్నారు.

భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను మెరుగు పర్చుకోవాలి

ప్రజాశక్తి - రాజోలు

నేటి విద్యా సమాజంలో ప్రతీ విద్యార్థి భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని వన్ మిలియన్ వన్ బిలియన్ సంస్థ అమెరికా నిపుణుడు కృతిన్ అన్నారు. మలికిపురం ఎంవిఎన్., జెఎస్ ఆర్‌విఆర్, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎన్.ఆనంద మహని అధ్యక్షతన గురువారం జరిగిన ఉద్యోగ సంసిద్ధత' అవగాహనా సదస్సు లో ఆయన విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రంగానికి సంబంధించినా ఏ సంస్థలో ఉద్యోగం కావాలన్నా.. భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు ముఖ్యమన్నారు. ఆ స్కిల్స్, ఆంగ్ల భాషా ప్రావీణ్యం రెండూ ఒకటి కాదు రెండింటికీ తేడా ఉందన్నారు. చాలా మందికి ఆంగ్లంపై పట్టు ఉన్నప్పటికీ వారు చెప్పాలనుకున్నది సరిగ్గా చెప్పలేక పోవచ్చన్నారు. ఇది ఆత్మవిశ్వాసం లేకపోవడం వల్లనో, చెప్పాలనుకున్నది సరిగ్గా వ్యక్త పరచలేకపోవడం వల్లనో జరుగుతూ ఉంటుందన్నారు. ఇలాంటి ఇబ్బందులు అధిగమించ డానికి కమ్యూనికేషన్ స్కిల్స్‌లో ఆంగ్ల భాషని జోడించి మెలకువలు నేర్చుకోవాలన్నారు. ఆయా పోటీ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో వివరించారు. తర్వాత సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల నుంచి ఎంత మంది ప్రస్తుతం ఉద్యోగాలకు అనుగుణంగా ఏయే నైపుణ్యాలు సిద్ధంగా ఉన్నారో సర్వే చేపట్టారు. తర్వాత విద్యార్థులకు రెస్యూమ్ బిల్డింగ్, డిజిటల్ సిటిజన్ షిప్, ఉద్యోగాల్లో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, ఇంటర్వ్యూ నిపుణత, పారిశ్రామిక ధ్రువీకరణ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. అలాగే ఐబిఎమ్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో 1000 ఆన్‌లైన్ కోర్సులకు ఆక్సిస్ అందజేశారు. కార్యక్రమంలో ఆ సంస్థ డైరెక్టర్ అభిరామ్, జిల్లా కోఆర్డినేటర్ సాగర్, కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ చిట్టాల సత్యనారాయణ, ఐక్యూఎసి కోఆర్డినేటర్ పిఎస్ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న కృతిన్

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

ప్రజాశక్తి -దేవరపల్లి

గొల్లగూడెం జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి చెందాడు. విశాఖ పోర్ట్ నుంచి జిప్సం లోడుతో వరంగల్ వెళుతున్న లారీ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న మరో లారీని ఢీకొంది. అదుపతప్పి కరెంటు స్తంభాల ఢీ కొట్టి చెరువులోకి దూసుకు వెళ్ళింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ తాడిపర్తి శివ నాగ ప్రసాద్(45) మృతి శరీరం నుంచి కాళ్లు చేతులు తల వేరుగా ఎగిరి పడ్డాయి. దేవరపల్లి ఎస్ఐ సుబ్రహ్మణ్యం సంఘటన ప్రదేశాన్ని చేరుకొని పరిశీలించారు

రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి

మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని బావాజీపేట గ్రామం పుష్కర కాలువ వద్ద గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కామరాజు పేటకు చెందిన పండూరి రాంబాబు, అతని భార్య వీరలక్ష్మి, ఏడేళ్ల కుమార్తె షణ్ముఖి, నాలుగేళ్ల కుమారుడు తేజ బైకుపై గోకవరంవైపు ప్రయాణిస్తున్నారు. వారు బావాజీపేట పుష్కరకాలువ సమీపానికి చేరుకునే సరికి ఎదురుగా గ్యాస్ ట్యాంకర్ వీరి బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో బైకుపై ప్రయాణిస్తున్న నలుగురూ తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానికులు గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో పండురి షణ్ముఖి(7) మృతి చెందింది. కుమారుడు తేజ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. లారి ట్యాంకర్‌ను, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నామని, ఈ మేరకు కేసు నమోదు చేశామని గోకవరం ఎస్ఐ తెలిపారు.

29 టన్నుల పిడిఎస్ బియ్యం సీజ్

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేటలో పిడిఎస్ బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ అధికారులు పట్టుకున్నారు. రెండు వేర్వేరు ప్రదేశాల్లో మూడు వ్యాన్లలో తరలిస్తుండగా పట్టుకుని సుమారు 29 టన్నుల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ముందస్తుగా వచ్చిన సమాచారంతో జిల్లా పౌరసరఫరాల అధికారి సత్యనారాయణరాజు, ఏలేశ్వరం, ప్రత్తిపాడు సివిల్ సప్లైస్ డిప్యూటీ తహశీల్దార్లు రవి, నాగబాబుతో కలిసి గురువారం తెల్లవారుజామున జాతీయ రహదారిలో మాటు వేశారు. ఈ నేపథ్యంలో రామవరం వైపు వెళ్తున్న రెండు వ్యాన్‌లను, జెవిఆర్ జంక్షన్ నుంచి వెళ్తున్న మరో వ్యాన్‌ను తనిఖీలు చేశారు. ఈ మూడు వ్యాన్‌లలో కలిపి 29 టన్నుల పిడిఎస్ బియ్యాన్ని గుర్తించినట్లు సత్యనారాయణరాజు వెల్లడించారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని మండల స్టాక్ పాయింట్‌కు తరలించామని, సంబంధిత బియ్యం యజమానులపై 6ఎ కేసును నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. వ్యాన్‌లను సీజ్ చేసి స్థానిక పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

కుటుంబీకులకు మహిళ అప్పగింత

ప్రజాశక్తి - గండేపల్లి

అదృశ్యమైన అవివాహితను గుర్తించి ఆమె కుటుంబీకులకు పోలీసులు గురువారం అప్పగించారు. మండలంలోని తాళ్లూరి గ్రామానికి చెందిన ఒక అవివాహిత ఈ నెల ఒకటో తేదీన అదృశ్యమైంది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్ఐ శివనాగు, సిబ్బంది వివిధ కోణాల్లో దర్యాప్తు చేసి ఆమె హైదరాబాద్‌లోని బోయినపల్లి పోలీస్‌స్టేషన్ ఏరియాలో ఉన్నట్లు గుర్తించారు. ఆమెను గురువారం గండేపల్లి పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి కుటుంబీకులకు అప్పగించినట్లు ఎస్ఐ శివనాగు తెలిపారు.

యువకునిపై బైండోవర్ కేసు

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని మల్లిసాల గ్రామానికి చెందిన ఐడి.ప్రసాద్ అనే యువకుడిపై గురువారం పోలీసులు బైండోవర్ కేసు నమోదు చేశారు. జె.కొత్తూరు గ్రామానికి చెందిన అనామిక అనే ఆమెను వేధిస్తూ, మెసేజ్‌లు పంపుతున్న ప్రసాద్‌పై స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ రఘునాథరావు కేసు దర్యాప్తు చేసి అతన్ని అరెస్ట్ చేశారు. సత్ప్రవర్తన కోసం తహశీల్దార్ జెవిఆర్.రమేష్ వద్ద బౌండ్ ఓవర్ చేశారు. ఎవరైనా మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు..

చేనేత కార్మికులకు సత్కారం

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లిలో శ్రీ చౌడేశ్వరి దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిచ్చిక పోలిశెట్టి అధ్యక్షతన గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత శ్రామికులకు పూలమాలలు వేసి శాలువ కప్పి,పండ్లు అందజేసి సత్కరించారు సంఘ అధ్యక్షులు పిచ్చిక పోలిశెట్టి, మాజీ సర్పంచ్ పిచ్చిక శివ నాగ సత్యనారాయణ (చిన్న)లు మాట్లాడుతూ ప్రస్తుతం చేనేత రంగం గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్న నేపద్య%శీ% లో చేనేత వత్తినే ఆధారం చేసుకుని జీవనం సాగిస్తున్న ప్రభుత్వము ఆదుకోవాలని కోరారు చేనేతరంగాన్ని ఆదుకునే దిశగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఉపాధ్యక్షులు పిచ్చుక శ్యామ్, కార్యదర్శి బల్ల వెంకటేశ్వరరావు తెలిపారు ఈ కార్యక్రమంలో కడి శ్రీను,పడవల వెంకటరత్నం, పడవల ఉమామూలేశ్వర స్వామి, కొండా మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం ఎంఇఒ-2గా విజయ్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండల విద్యాశాఖాధికారి-2గా కె.విజయ్ కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. జిహెచ్‌ఎం జడ్‌పిహెచ్‌ఎస్ మాచర ప్లస్ టు పాఠశాల నుంచి వచ్చిన ఆయన ఎంపిడిఒ రాజేంద్రప్రసాద్, ఎంఇఒ కె.తాతారావు సమక్షంలో బాధ్యతలు స్వీకరించినారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ, ఎంఇఒ, యుటిఎఫ్ సంఘ నాయకులు, ఉపాధ్యా యులు, ఆఫీస్ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సంఘ అధ్యక్షులు జె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఐ.సూరిబాబు, జిల్లా కౌన్సిలర్ ఎస్.సత్యనారాయణమూర్తి, మాచర హైస్కూల్ ఉపాధ్యాయులు ఎన్.వెంకట్, ఉపాధ్యాయ, ఎంఆర్ సి సిబ్బంది,పాల్గొన్నారు.

టిడ్కో వాసులకు వసతులు కల్పించాలి

కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక పురపాలక సంఘ పరిధిలో గృహ లబ్ధిదారులకు బోడస కుర్రు గ్రామంలో నిర్మించిన టిడ్కో సముదాయ గృహాలలో నివాసితులకు కనీస వసతులు కల్పించాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కానీ కలెక్టరేట్ నందు టిడ్కో మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించి తాగునీ రు, సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ మురికి నీరు పారే ఏర్పాట్లు, విద్యుత్ లో వోల్టేజ్ సమస్యలను పరిష్కారం, బరియల్ గ్రౌండ్ ఏర్పాటు, ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు స్థానికంగా తీసుకు ని ఏర్పాట్లు సరిహద్దు గోడ నిర్మాణం ఇత్యాది అంశాలపై కలెక్టర్ అధ్య క్షతన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌టిపి మురుగునీరు పైపులైన్ ద్వారా మోటార్ల సహాయం తో బయట కు పంపేందుకు అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. అదేవిధంగా త్రాగునీటి కొరకు పక్కనే ఉన్న పంట కాలువ నుండి పైప్లైన్ ద్వారా ఒహెచ్‌ఎస్ఆర్ వరకు పంపించేస్తూ స్థానికంగా మైక్రోఫిల్టర్ ఏర్పాటు చేసి నీటి సరఫరాకై ప్రతిపాదనలు రూపొం దించాలన్నారు. కాలువలు మూసివేత సమ యంలో బోరుబావి నుంచి నీరు సరఫరా చేయాలని ఆదేశించారు. పురపాలక సంఘం పరిధిలోని ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు బోడస కుర్రు గ్రామానికి మ్యాపింగ్ చేస్తూ స్థానికంగా పింఛన్లు పొందే ఏర్పాటు చేయాల న్నారు. వీధి లైట్లకు మున్సి పల్ కమిషనర్ మరమ్మతులు చేయాలన్నారు. సరిహద్దు గోడ నిర్మించి ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలన్నారు బరియల్ గ్రౌండ్ను ఏర్పాటుకు ఉపాధి అనుసంధానంతో ప్రతిపా దనలు రూపొందిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ కె.మాధవి, మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్ కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ఎస్ఇ సిసిహెచ్ఎన్‌వి.కృష్ణారెడ్డి, టిడ్కో ఎఇ మోహన్ రావు, మున్సిపల్ డిఇ సత్యనారాయణ, టిపిఒ రాణి సంయుక్త, ఎఇ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

జాబ్ మేళాలో 76 మంది ఎంపిక

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాల, ఐఎమ్ఐబి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది ఈ జాబ్ మేళాకు 120 మంది హాజరు కాగా ఆరు కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూలో 76 మందికి అపాయింట్మెంట్ ఆర్డర్ అందజేశారని ఐఎంఐబి డైరెక్టర్ అభిరామ్ తెలిపారు. వీరికి ముఖ్యంగా అమలాపురం పరిసర ప్రాంతాలలో ఉద్యోగ కల్పన జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ప్రతినిధులు సాగర్, కళాశాల కరస్పాండెంట్ డివివి.సత్యనారాయణ, ప్రిన్సిపల్ ఎం.రంగారావు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో ఎంపికైన అభినందిస్తున్న కళాశాల కరస్పాండెంట్

వివిధ ప్రాంతాలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

వార్డుల్లో ఉన్న చెత్తను తొలగించాలి

పలు కాలనీల్లో సిపిఎం బృందం పర్యటన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పలు వార్డులలో అపరిష్కృతంగా ఉన్న చెత్తను యుద్ధ ప్రాతిపదికన తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా నాయకుడు జి.దుర్గా ప్రసాద్ డిమాండ్ చేశారు. నగర పంచాయతీ పరిధిలోని జిఎంసి బాలయోగి కాలనీ, గంజావారి మెరక తదితర ప్రాంతాల్లో గురువారం సిపిఎం మండల కార్యదర్శి ఎస్. సూర్యనారాయణ ఆధ్వర్యంలో బృందం పర్యటించింది. ఈ పర్యటనలో భాగంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ పలు వార్డులలో అసంపూర్తిగా నిలిచిపోయిన సిసి రోడ్లను, డ్రెయినేజీలను గుర్తించి, వెంటనే సిసి రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. వర్షాలకు కాలనిలో తుప్పలు పెరిగిపోయి విష జంతువులు సంచరిస్తున్నాయని, విష సర్పాల బారినుండి రక్షించే విధంగా జంగిల్ క్లియరెన్స్ చేపట్టి తుప్ప లను తొలగించాలన్నారు. కాంపాక్టర్ వాహనం రాక డస్ట్ బిన్ లలో చెత్త చెదారాలు తొలగించక పోవడంతో దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు కాలని వాసులు బృందం దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా వార్డులలో విధి లైట్లు వెలగక పోవడం, శానిటేషన్ సక్రమంగా జరగకపోవడం గుర్తించారు. గంజా వారి మెరక, రాంజీ నగర్లలో పైపులైన్ ద్వారా తాగునీరు రాక ఇబ్బందులు పడుతున్నామని పలువురు బృందానికి మొర పెట్టుకున్నారు. పర్యటన అనంతరం బృందం కమిషనర్ ఛాంబర్ నందు కమిషనర్ రవి వర్మను కలిసి సమస్యల పరిష్కారానికి యుద్ధ ప్రాతపదికన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. వీటిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీనిచ్చారు.ఈ బందంలో పాము బాలయ్య, దొమ్మేటి వీర రాఘవులు, పెయ్యిల దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - రావులపాలెం

పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని దీనిని దష్టిలో పెట్టుకొని సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని రావులపాలెం టౌన్ సిఐ ఎం. శేఖర్ బాబు సూచించారు. రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు గురువారం పోలీసులు సైబర్ క్రైమ్ పై అవగాహనా సందస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శేఖర్ బాబు మాట్లాడుతూ సైబర్ మోసగాళ్ల మోసాలకు గురైతే వెంటనే 1930 డయల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు. మహిళ సంరక్షణ, శక్తి యాప్ ఉపయోగాలు వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐ జి.చంటి కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌వి.సూర్యనారాయణరెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బండారులంకలో సామాజిక తనిఖీ గ్రామ సభ

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ గ్రామ సభ బహిరంగ విచారణ గురువారం బండారులంక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పెనుమల సునీత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉపాధి హామీ చట్టం పనులపై విచారణ జరిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఆడిట్ అధికారులు, ఏపిఎం, మండల ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయం సిబ్బంది,రైతులు, మేట్లు, వేతన దారులు తదితరు పాల్గొన్నారు.

చెముడులంక హైస్కూల్లో కృతజ్ఞతా పర్యటనలో ఎంఎల్‌సి గోపిమూర్తి

ఉపాధ్యాయులపై యాప్‌ల భారాన్ని తగ్గించాలి

ప్రజాశక్తి - ఆలమూరు

ఉపాధ్యాయులపై యాప్‌ల భారాన్ని తగ్గించాలని పిడిఎఫ్ బొర్రా గోపిమూర్తి ప్రభుత్వాని కోరారు. పిడిఎఫ్ ఎంఎల్‌సి బొర్రా గోపిమూర్తి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఉపాధ్యాయులం దరికీ కృతజ్ఞతలు తెలుపడానికి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను గురువారం సందర్శించారు. ఉపాధ్యాయులందరికి యుటిఎఫ్ ఆలమూరు మండల శాఖ ఆధ్వర్యంలో కృతజ్ఞతాపూర్వకంగా ధన్యవాదములు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులను కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యా శక్తి కార్యక్రమం తప్పనిసరి చేయకూడదని ఆయన విద్యాశాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు అద్దరి శ్రీనివాసరావు, పుత్ర కుమార్, వైవివి.రమణ, పివివిజిఎస్ఎన్ మూర్తి, మహమ్మద్ ఖాన్, వసంతరాయులు, వెంకటేశ్వర్లు, బిఎన్.మూర్తి, బొంతు లోకేష్, ఎన్.శ్రీనివాస్, తదితర యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు. **కొత్తపేట:** ఉపాధ్యాయ ఎం.ఎల్.సి బొర్రా గోపీ మూర్తి మండలం లోని అన్ని హై స్కూల్స్, జూనియర్, డిగ్రీ, సిద్ధార్థ, శతాబ్ది కళాశాలలో కృతజ్ఞతా పర్యటన చేశారు. ఆ సందర్భంగా ఉపాధ్యాయులు లేవనెత్తిన అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఉపాధ్యాయులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం

ప్రశాంతంగా ఉన్న ఆవాస ప్రాంతాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే కఠిన చర్యలు తప్పవని అమలాపురం రూరల్ సీఐ డి.ప్రశాంత్ కుమార్ హెచ్చరించారు. నాకాబందీ కార్యక్రమంలో భాగంగా అమలాపురం రూరల్ సిఐ ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో అల్లవరం ఎస్ఐ బి. సంపత్‌కుమార్, రూరల్ ఎస్ఐ, టౌన్ ఎస్ఐలు, సిబ్బంది అల్లవరం మండల పరిధిలోని మొగళ్లమూరు, రెల్లుగడ్డ, ఓడలరేవు గ్రామాల్లోని పలు ప్రాంతాల్లో గురువారం తనిఖీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.

నాటు తుపాకీ స్వాధీనం

రెల్లుగడ్డ గ్రామంలో నాకాబందీలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో పిట్టలు వేటాడేందుకు వెంట తెచ్చుకున్న నాటు తుపాకీతో ఓ వ్యక్తి పోలీసులకు దొరికిపోయాడు. ఉప్పలగుప్తం మండలం ఎస్.యానాంకు చెందిన పత్తి హనుమంతు నాటు తుపాకీతో వెళ్తుండడం గమనించిన ఎస్ఐ సంపత్‌కుమార్ అతన్ని అదుపులోకి తీసుకున్నారు. తుపాకీని స్వాదీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

12న డీవార్మింగ్ మాత్రల పంపిణీ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ఆల్బెండజోల్ మాత్రలను ఈ నెల 12న పంపిణీ చేస్తారని ఎంపిడిఒ రాజేంద్రప్రసాద్, ఎంపిహెచ్ఇఒ జె.మల్లికార్జునుడు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నులు పురుగుల నిర్మూలన కార్యక్రమంపై నిర్వహించిన లైన్ డిపార్ట్మెంట్ సమావేశంలో వారు మాట్లాడారు. **రామచంద్రపురం:** ఆగస్టు 12న అన్ని అంగన్‌వాడీక కేంద్రాల్లో, పాఠశాలల్లోనూ, కళాశాలలోను 1-19 సంవత్సరంల వయసుగల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు భోజనం అనంతరం నమిలించి, మింగించాలని డాక్టర్ రత్న సుధ తెలిపారు. వెల్ల పిహెచ్‌సి డాక్టర్ వి.స్వాతి భవాని మాట్లాడుతూ ఈ మాత్రలు వేసుకొనుట వలన పిల్లల్లో నులిపురుగులను నిర్మూలించవచ్చన్నారు. సూపర్‌వైజర్ జి.కమల్ శేష్, ఎంఇఒలు టి.వీర రాఘవరెడ్డి, రామచంద్రపురం అర్బన్, రూరల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కొండేటి చిట్టిబాబును సత్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

పిసిసి పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సభ్యునిగా చిట్టిబాబు

ప్రజాశక్తి - మామిడికుదురు

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సభ్యునిగా మాజీ ఎంఎల్ఎ. కొండేటి చిట్టిబాబుని నియమించడం పట్ల మామిడికుదురు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. నగరంలో ఆయన స్వగహం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చిట్టిబాబుకి పూల మాలలు వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు అప్పన శ్రీరామకృష్ణ, సీనియర్ నాయకులు నీతిపూడి బాల సత్యనారాయణ, వాకపల్లి రాంబాబు.,మండల వైస్ ప్రెసిడెంట్ బత్తుల సురేష్ బాబు, జిల్లా కార్యదర్శి గెడ్డం వెంకటేశ్వరావు, ఎం. రత్నం, ఎన్.వెంకటేశ్వరరావు, వానరాశి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

పతకాలు సాధించిన వికలాంగులకు అభినందన

ప్రజాశక్తి - రామచంద్రపురం

జాతీయస్థాయి క్రీడలలో ప్రతిభ కనబరిచి మెడల్స్ గెలుచుకున్న ఇద్దరు వికలాంగుల ను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రశంసించారు.కాజులూరు గ్రామానికి చెందిన కొల్లు సత్య దుర్గా ప్రొలరాజు ప్రత్యేక ఒలింపిక్ జాతీయస్థాయి బోసి గేమ్ లో ద్వితీయ స్థానం, వ్యక్తిగత విభాగంలో తతీయ స్థానం సాధించాడు. అలాగే వాలీబాల్ పోటీల్లో పెమ్మనబోయిన జీవన్ కుమార్ తతీయ స్థానం సాధించారు. వీరికి ప్రత్యేక శిక్షణ ఇచ్చిన భవిత పాఠశాలకు చెందిన ప్రత్యేక ఉపాధ్యాయుడు ఎం.జయ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సుభాష్‌ను ఆదివారపు పేటలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పలువురు కూటమి పార్టీ నాయకులు క్రీడాకారుల ప్రతిభను అభినందించారు.

పవన్‌పై అనుచిత వ్యాఖ్యలు తగవు

ప్రజాశక్తి - పి.గన్నవరం

ఇజ్రాయిల్ తో ఫోన్లో మాట్లాడుతున్న ఎంఎల్ఎ గిడ్డి

జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి వైసిపి ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ స్థాయి మరచి అనుచిత వ్యాఖ్యలు చేయడం తగవని పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఫోన్లో గురువారం ఎంఎల్‌సి ఇజ్రాయిల్‌ను హెచ్చరించారు. ఈ రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామిగా ఉన్న నిజాయితీ గల జననేత పవన్ కళ్యాణ్‌ను ఎంఎల్‌సి ఇజ్రాయిల్‌గాని, వైసిపి శ్రేణులు గాని విమర్శిస్తే సహించేది లేదన్నారు. ఎంఎల్ఎ గిడ్డి గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఇజ్రాయిల్ గతం మరిచిపోయి మాట్లాడుతున్నారని మరొక్కసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే జన సైనికులు, వీర మహిళలు, జనసేన నాయకుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికైనా పని చేసే ప్రభుత్వానికి బాసటగా నిలావాలన్నారు.

అయినవిల్లిలో చవితి ఉత్సవాలకు అంకురార్పణ

ప్రజాశక్తి - అయినవిల్లి

అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వినాయక చవితి ఉత్సవాలకు గురువారం అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా పందిరి రాట ముహూర్తం పనులు పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ చేతులు మీదగా స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వినాయక చవితి ఉత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరించి యాత్రికులుకు విఘ్నేశ్వర స్వామి మట్టి విగ్రహాలను ఉచితంగా వితరణ చేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

సచివాలయంలో గత ఐదు ఏళ్లుగా సేవలు అందించిన ఉద్యోగులు బదిలీలపై వేరే ప్రాంతాలకు వెళ్లారు. వీరిని గ్రామ సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ ఆధ్వర్యంలో గురువారం రెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. బదిలీలపై వెళ్లిన వారిలో రాజుల పూడి మహేష్, విజయ్ పార్ధు, వెంకటలక్ష్మి, కప పాల్, లావణ్య, స్వాతి, కళ ఉన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరాటం సూరి భాస్కరరావు, కార్యదర్శి గణపతి, నల్ల సతీష్, విఆర్ఒ గంధం దొరబాబు, ే తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు నిత్యావసరాలు

ప్రజాశక్తి - అయినవిల్లి

చింతలంక గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో మల్లాడి కొత్తమ్మ, మల్లాడి శ్రీహరికి చెందిన తాటకిళ్లులు దగ్ధమయ్యాయి. బాధిత కుటుంబాలకు అదే గ్రామానికి చెందిన పలువురు సహకారంతో సమకూర్చిన నిత్యవసర సరుకులు, వంట పాత్రలు ఒక్కో కుటుంబానికి రూ. 2వేలు చొప్పున గురువారం ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఓలేటి శ్రీను, జనసేన పార్టీ గ్రామప్రెసిడెంట్ దేశంశెట్టి సత్య నగేష్ టిడిపి నాయకులు విళ్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

దళిత యువకునిపై దాడికి ఖండన

ప్రజాశక్తి - కొత్తపేట

తిరుపతిలో వైసిపి అనుచరులు ఒక దళిత యువకుడిపై జరిపిన దాడిని అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుని, బాధిత దళిత యువకుడికి న్యాయం జరిగేలా చూస్తామని స్పష్టం చేశారు.

క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

వికలాంగ విద్యార్థులు అసెస్మెంట్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ అధికారి జి.మమ్మీ పేర్కొన్నారు.నగర పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో గురువారంముమ్మిడివరం, ఐ.పోలవరం, కాట్రేనికోన మండలాల పరిధిలో దివ్యంగా చిన్నారులకు మెడికల్ అసెస్మెంట్ క్యాంపు నిర్వహించారు. 74 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాల నిమిత్తం వైద్య పరీక్షలు నిర్వహించి, దరఖాస్తులు స్వీకరించారు. వీరిలో 30 మంది ముమ్మిడివరం, 24 మంది కాట్రేనికోన, 20 మంది ఐ.పోలవరం మండలాల నుంచి హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా సహిత విద్య సమన్వయకర్త ఎంవివి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 5 వ అదనపు జూనియర్ వారి కోర్టు: కాకినాడ
E.P.No.60/2023; O.S.No.835/2022
Between:
చిట్టూరి రవీంద్ర ...డిక్రీహోల్డర్
మరియు
మనుగుల నరసింహారావు ..జడ్జిమెంట్ డెట్టార్
DHr వేయించిన వేలం ప్రకటన
శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారము ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని పై కోర్టు వారి యెదుట **ది.22-08-2025వ తేదిన ఉదయం గం.10.30 ని॥ల** లగాయితు కోర్టు ఇస్తియార్ల ప్రకారము వేలం వేయబడును. ఆసక్తి కలవారు వచ్చి పాడుకోవచ్చును. వివరములకు కోర్టు నాజరు గారి ఆఫీసులో గానీ, DHR అడ్వకేట్ గారి ఆఫీసులో గాని తెలుసుకోవచ్చును.
షెడ్యూల్: పూర్వపు తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతము కాకినాడ జిల్లా, సర్పవరం సబ్‌రిజిష్ట్రరీ పరిధిలో చేరిన కాకినాడ రూరల్ మండలం, సర్పవరం గ్రామ పంచాయితీ, సర్పవరం గ్రామములో పాత డోర్.నెం.3-70 మరియు క్రొత్త డోర్.నెం.3-143 లో గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు లో ఆర్.సి.సి. ఇల్లు మరియు ఖాళీ స్థలము చ॥150గ॥లకు హద్దులు: **తూర్పు:** 62' 9" కోన శ్రీరాములు గారి ఇల్లు మరియు స్థలం. **దక్షిణం:** 21' 6" పంచాయితీ రోడ్. **పడమర:** 62' 9" మద్దాల వెంకటరావు గారి ఇల్లు మరియు స్థలం. **ఉత్తరం:** 21' 6" ఈ డోర్ నెంబర్‌లో వున్న మిగతా ఆస్థి. పైన తెలిపిన ఆస్థి యావత్తు ఈజిమెంటరీ హక్కులతో సహా.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
DHr Value : Rs. 14,00,000/-
Amina Value : Rs. 40,00,000/-
JDr Value : Not Given
కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
#12-1-40, జవహర్ వీధి, కాకినాడ.
Ph: 0884-2367503, Cell: 9848314081

కోర్టు ప్రకటన
మహారాజశ్రీ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో
I.P.No.14/2022
Between:-
1) Alanka Gowri Maheswara Rao, S/o Pothuraju, Hindu, Age 65,D.No. 9-1-25/9/109, N.T.R.Marg, Amalapuram, D.B.R.A. Konaseema Dist ...Petitioner
And
Konathala Venkata Murali and Others ...Respondents
2) Boddada Padma Krishna, S/o Not Known, Hindu, Age 49, Business, D. No. 12-4-85/2, Near Vivekananda Hospital, Opp. Yamani Hospital, Anakapalli (P.o), Vizag District.
8) Arjilli Das, S/o. Nuka Raju, Hindu, Age 43, Business, D.No. 14-21-78, RH Colony, Gangavaram, Bala Cheruvu Road, Peda Gantyada, Gajuvaka, Vizag District.
20) Banna Rama, W/o Not Known, Hindu, Age 43, House Wife, D.No.3-45/2, Muchavani Peta, Fazulbag Peta, Srikakulam, Srikakulam District.
పై నెంబర్ ఐ.పి.14/2022 పిటీషనర్ తననను Insolvent గా డిక్లేర్ చేయమని దాఖలు చేసిన పిటీషన్‌లో 2,8 మరియు 20 రెస్పాండెంట్లుకు నోటీసులు పేపర్ ప్రకటన ద్వారా అమలుకు గాను **ది.26-08-2025వ** తేదీన వాయిదా అయి ఉన్నది. గనుక 2,8 మరియు 20 రెస్పాండెంట్లుకు వాయిదాకు ఉదయం **10.30** గంటలకు అమలాపురం సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియజేయవలెను. లేనియెడల 2,8 మరియు 20 రెస్పాండెంట్లు పరోక్షమున తీర్మానింపబడునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
V.R.Vidya sankaram
Advocate
Amalapuram Amalapuram
05-08-2025 Cell. 9849293793

IN THE COURT OF THE IV ADDITIONAL JUDICIAL FIRST CLASS MAGISTRATE: KAKINADA
FDP No.3 of 2024 in O.S.No.692/2019
Between :
Smt. UNGARALA KUMARI,
W/o.Kasi Eswara Rao, Age 40 years, D.No.52-9-5, Chikkalavari Street, Jagannadhapuram, Kakinada.
...Petitioner/Plaintiff
and
R1) Pasupuleti Maha Lakshmi,
W/o. Late Pasupuleti Babji, Age 40 years, D.No.58-1-49, Chinna Market Veedhi, J.Ramaraopeta, Kakinada.
R2) Pasupuleti Nagendra,
S/o. Late Pasupuleti Babji, Age 20 years, D.No.58-1-49, Chinna Market Veedhi, J.Ramaraopeta, Kakinada.
...Respondents/Defendants
పై నంబర్ FDP No.3 of 2024 in O.S.No.692/2019 లో కోర్టు వారి ఆర్డర్ ప్రకారము R2/2వ ప్రతివాది అయిన Pasupuleti Nagendra గారికి చాలా పర్యాయములు నోటీసులు పంపినప్పటికీ వారు అందుకొనక పోవుట వలన, మీకు ఈ పేపరు ద్వారా పై కేసు ది.21-08-2025 తేదీన వాయిదా ఉన్నదని తెలియపరచడమైనది. కావున మీరు అనగా R2/2వ ప్రతివాది **ది.21-08-2025న, ఉదయం 10.30 నిమిషములకు** మీరు స్వయంగా గాని లేదా మీ ప్లీడర్ గారి ద్వారా గాని కోర్ట్ లో హాజరై పై కేసులో ఆక్షేపణలు ఉన్న యెడల తెలియవరచుకోవలెను, లేని యెడల మీ వరోక్షముందు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపరచడమైనది.
వక్కలంక సత్యనారాయణమూర్తి
M(T).రాజశ్రీ, T.S. రత్నాకర్, అడ్వకేట్స్,
కాకినాడ. డో.నెం. 7-9-29, సాంబమూర్తి వీధి,
ది.07-8-2025 రామారావుపేట, కాకినాడ. సెల్: 9849012112

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
E.A.No.143/2025 E.P.No.33/2023 in O.S.No.750/2011
Between:-
Gangisetti Vijaya Veera Venkata Surya Satyanarayana@Chantibabu
...Petitioner/DHR
And
Eeda@veedhi Kanaka Durga Prasad(died) and Others ...JDRs
JDR2. Veedhi Visalakshi, W/o.Late Kanaka Durga Prasad, Hindu, aged 54 years, House Wife, D.No.23-18-167, 3 street, Lalithanagar, Ward No. 12, Rajahmundry.
JDR3. Veedhi Sudhakar, S/o. Late Kanaka Durga Prasad, Hindu, aged 34 years, D.No.23-18-167, 3 street, Lalithanagar, Ward No. 12, Rajahmundry.
JDR4. Veedhi Jitendra, S/o. Late Kanaka Durga Prasad, Hindu, aged 32years, D.No.23-18-167, 3d street, Lalithanagar, Ward No.12, Rajahmundry.
పై నంబరు పిటిషన్‌లో 2,3,4,JDRs అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది.13-08-2025** సం॥రం తేది ఉదయం **10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
బి.శ్రీనివాస్
రాజమండ్రి అడ్వకేట్,రాజమండ్రి
05-08-2025 సెల్.9701332960

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.51/2016, O.S.No.68/2014
Between:-
శ్రీ నాళం వారి సత్రం, రాజమహేంద్రవరం
Rep by its Executive Officer ...DHr
And
వాసంశెట్టి శేషగిరి రావు, S/o. నాగభూషణం, డోర్.నెం.5-33, భీమనపల్లి, ఉప్పలగుప్తం మండలం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమజిల్లా.
వేలం ప్రకటన
పై నెంబరు డిక్రి ప్రకారం DHr/ వాదికి ఇందలి JDR/ ప్రతివాది వలన రావలసిన డిక్రి బాకీ వసూలు నిమిత్తం, ఇందలి JDR స్వాధీన హక్కు భుక్తములలో గల ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి ఎదుట **ది.25-08-2025** తేదీన **ఉ.10.30** లగాయితు వేలం వేయబడును. కావున పాటదారులు 1/4వంతు ధరావతు సొమ్ముతో హాజరు అయ్యి వేలం పాడుకొనవచ్చును. ఇంకనూ అవసరమయిన సమాచారము కొరకు DHr అడ్వకేట్ గార్ని కాని శ్రీ కోర్టు వారి ఆఫీసులో కాని తెలుసుకొనవచ్చును.
వేలం ఆస్థి వివరం
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమజిల్లా, ఉప్పలగుప్తం మండలం, అమలాపురం సబ్ రిజిష్ట్రీలో చేరిన భీమనపల్లి పంచాయితీ భీమనపల్లి గ్రామం జిరాయితి పల్లం R.S.No.54/1, AC1-02 Cents in AC 3-06Cents హద్దులు.
తూర్పు:- శిరంగు సత్తియ్య భూమి, **దక్షిణం:-**దేశంశెట్టి వారి భూమి, **పడమర:-** పంటకాలువ, **ఉత్తరం:-** గంజి వారి భూమి.సర్వ ఈజిమెంట్ హక్కులతో సహా
DHr.Value. Rs.1,00,000/-
Amin Value. Rs.16,00,000
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం)
కళా వెంకట్రావు
DHr.తరపు అడ్వకేట్
భూపయ్య అగ్రహారం
అమలాపురం, సెల్. 9440147955

పెద్దాపురం పురపాలక సంఘం
ఇంజనీరింగ్ విభాగం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీసు
ఆర్.ఒ.సి. నెం. 745/2024-E1 **తేది.07-08-2025**
పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో సాధారణ నిధులతో మ్యాన్ మజ్దూర్‌తో 3 నెలలకు స్పెషల్ సానిటేషన్ మెయింటెనెన్స్ చేయు పనికి ECV మొత్తం రూ. 10,54,560/-లతో 2వ పిలుపు ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండరు ద్వారా టెండర్లు కోరడమైనది.
డాక్యుమెంట్ లభ్యత (ఆన్ లైన్) : ది.08-08-2025 తేదీ ఉదయం 11.00 గం॥ల నుండి
బిడ్ దాఖలు ముగింపు తేదీ : ది.14-08-2025 తేదీ సాయంత్రం 5.00 గం॥ల వరకు
ఇతర వివరములు : www.tender.apeprocurement.gov.in
Phone Nos. 9849905811, 9849907062
సం/- **కమిషనరు**
పెద్దాపురం పురపాలక సంఘం